మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
శనివారం 26 అక్టోబరు 2024 పేజీలు 8

## జూరాల ప్రాజెక్టుకు వరద నీరు : 6 క్రస్ట్ గేట్లు ఎత్తివేత



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది జూరాలకు 65,000 క్యూసెక్కుల నీరు వస్తుందని జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 6 గేట్లు తెరిచి 24,936 క్యూసెక్కుల నీటిని దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 38,240 క్యూసెక్కుల నీటిని ,ఆవిరి రూపంలో 70 కుడి కాలువ ద్వారా 720 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 1140 , ప్యారా లెవెల్ కెనాల్ కు 500, బీమా లిఫ్ట్2కు 750, ఆర్డీఎస్ లింక్ కెనాల్ కు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 9,398 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు 66,356 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి

# సమన్వయంతో పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గ్రామ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఇరిగేషన్ ఏఈ లు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు గ్రామ స్థాయిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై అన్ని మండలాల ఆర్.ఐ లు, ఎం.పి.ఓ లు, ఇరిగేషన్ ఎ.ఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. పంచాయితీ సెక్రటరీ, ఆర్.ఐ., ఎ.ఈ లు సమన్వయంతో పని చేసి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వారంలో ఒకసారి ఈ మూడు విభాగాల అధికారులు సమావేశమై పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తుదారునికి కాల్ చేసి వారి దరఖాస్తులపై అవసరమైన సమాచారం సేకరించుకొని వెంటనే పరిష్కరించాలన్నారు. సకాలంలో స్పందించని వారిని గుర్తించి ప్రత్యేక జాబితా తయారు చేయాలని అన్నారు. ఎం.పి.ఓ లు ప్రతి రోజు కనీసం 100 ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులకు స్వయంగా కాల్ చేయాలన్నారు. పంచాయితీ సెక్రటరీ తమ పనులను సక్రమంగా నిర్వర్తించే ఈ విధంగా డి.పి.ఓ.కు సూచించారు. అసిస్టెంట్ ఇంజినీర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల పరిధిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, వాటిని వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ఆర్.ఐ లు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రోహిబిటెడ్ ల్యాండ్స్, కోర్టు కేసులు, ప్రభుత్వ భూములు, సీలింగ్ ల్యాండ్స్ అంశాలపై శ్రద్ధ వహించి నమోదు చేయాలని అన్నారు. భూములు నీటి వనరుల పరిధిలో ఉన్నాయా లేదా అనేది ఇరిగేషన్ అధికారులు పరిశీలించాలని సూచించారు. సర్వే నంబర్ వారీగా వర్గీకరించి సులభంగా దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్రతి అధికారి వారికి కేటాయించిన లక్ష్యాలను వేగవంతంగా పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, డి.పి.ఓ శ్యాంసుందర్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస రావు, టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, అన్ని మండలాల ఆర్.ఐ లు, ఎం.పి.ఓ లు, ఇరిగేషన్ ఎ.ఈ లు పాల్గొన్నారు.

# గ్యారెంటీల అమలుకు చర్యలు

### - రాష్ట్ర ఐటి శాఖామంత్రి డి. శ్రీధర్‌బాబు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉండి అభివృద్ధి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నది అని రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారల శాఖామంత్రి డి. శ్రీధర్‌బాబు అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయ డానికి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శుక్రవారం మంత్రి శ్రీధర్‌బాబు మహబూబ్‌నగర్ పట్టణంలో సమీకృత బాలుర, బాలికల ఆధునాతన సాంకేతిక కేంద్ర భవనం నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాను ఇక్కడి ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా అభివృద్ధికి కృషి చేయడం సంతోషించదగ్గ

మిగతా 2లో

# విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి చూపాలి

### - ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు క్రీడలపై ఆసక్తి చూపాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడలు ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు, అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను క్రీడలతోనే గుర్తించవచ్చున్నారు, తెలంగాణ ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించాలన్నారు, అనంతరం ఫైనల్స్ లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి, నాయకులు, క్రీడాకారులు, అధ్యాపకులు ఉన్నారు.

# ఉపాధిహామీ పనులను వేగవంతం చేయండి

### - ఎక్కువ నిధులు రాబట్టేలా చూడండి - తండాల్లో జీపీ బిల్డింగులు కట్టండి

### - వైకుంఠధామాన్ని కూల్చేసిన వారిపై కేసు పెట్టండి - అధికారులకు అనిరుధ్ రెడ్డి దిశానిర్దేశం



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయాలని, ప్రతి గ్రామంలోనూ ప్రజలకు పనులు కల్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మెటీరియల్ కాంపొనెంట్ కలిపి చేసే పనుల్లో భాగంగా తండాల్లో గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి, సీసీ రోడ్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓలు, ఉపాధి హామీ ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ల తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో నిధులకు పరిమితి ఉండదని, ఎంత వాడుకుంటే అంత స్థాయిలో నిధులు వచ్చే అవకాశం ఉండటంతో నియోజకవర్గానికి వీలైనంత ఎక్కువ నిధులు వచ్చేలా బడ్జెట్ ను రూపొందించాలని అధికారులను కోరారు. నియోజకవర్గంలో 57 వేల జాబ్ కార్డులు ఉండగా, 93 వేల మంది కూలీలు ఉన్నారన్నారు .గత ఆర్థిక సంవత్సరంలో జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల్లో రూ.43 కోట్ల రుపాయల మేరకు ఉపాధి హామీ పనులు జరగగా ఈ ఆర్థిక సంవత్సరంలో గత ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకూ రూ.32 కోట్ల మేరకు పనులు పూర్తయ్యాయని అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు. ఉపాధి హామీ పథకంలో ఉన్న 40 శాతం మెటీరియల్ కాంపొనెంట్ ను ఉపయోగించుకొని నిర్మాణాత్మకమైన పనులు కూడా చేపట్టే అవకాశం ఉందని అనిరుధ్ రెడ్డి గుర్తు చేసారు. ఈ నిధులతో ఎక్కువగా తండా పంచాయితీల్లో పంచాయితీ భవనాలను నిర్మించాలని, అవసరమైన ప్రతి చోటా సీసీ రోడ్లను నిర్మించడానికి కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనితో పాటుగా మట్టి రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉన్న చోట వాటిని నిర్మించాలని కోరారు. గతంలో ఉపాధి కూలీలకు ప్రతి వారం కూలీ డబ్బులు వారి బ్యాంకు అకౌంట్లలో పడేవని, అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధిహామీ నిధులను ఇతర పథకాలకు అక్రమంగా మళ్లించడంతో ఉపాధిహామీలో పని చేసిన కూలీలకు కూలీ డబ్బులు రావడానికి నాలుగైదు నెలల సమయం పట్టేదని, దీంతో ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులపై విముఖత చూపే పరిస్థితి ఏర్పడిందని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. దీనివల్ల ఉపాధి పనులకు కేటాయింపులు కూడా తగ్గిపోయాయన్నారు. అయితే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూలీ మొత్తాలను సాధ్యమైన త్వరగా

మిగతా 2లో

## గ్యారెంటీల అమలుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)



విషయం. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసు దన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శకంర్, మైనార్టీ ఫైనాస్ కార్పోరేట్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)


చెల్లిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయపనులు జరుగుతుండగా వేసవి కాలంలో ఎక్కువ మంది కూలీలు ఈ పథకంలో పాల్గొని పనులు చేసుకొనేలా వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. కాగా బాలానగర్ లో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన వైకుంఠధామాన్ని ప్రైవేటు వ్యక్తులు కూల్చేసారని అధికారిక ఫోర్ మెన్ కమిటీ తన నివేదికలో స్పష్టం చేసినా ఈ విషయంగా వారిపై కేసు నమోదు చేసి చర్యలు ఎందుకు తీసుకోలేదని అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయంగా పోలీసులకు ఫిర్యాదు చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొనేలా చూడాలని బాలానగర్ ఎంపీడీఓను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్చర్ల నియోజకవర్గం లోని ఆరు మండలాల ఎంపీడీఓలు, ఉపాధిహామీ ఏపీఓలు, టీఏలు, ఇసిలు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి జాతరలో పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం చేయవద్దు : జిల్లా డిపిఓ పార్థసారధి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** నవంబర్ 2 నుంచి ప్రారంభం కానున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా పంచాయతీరాజ్ అధికారి పార్థసారథి ఆదేశించారు.శుక్రవారం శ్రీ కురుమూర్తి స్వామి జాతర మైదానంలో పారిశుధ్యం పై దేవరకద్ర, చిన్నచింతకుంట మండలాలలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు.జాతరలో వెలిసే వివిధ దుకాణా సముదాయాలు, మాంసం దుకాణాల వద్ద పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జాతరలో ప్రతి దుకాణం ముందు చెత్తకుండీ ఏర్పాటు చేసుకునేలా దుకాణదారులకు పలు సూచనలు చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిశుభ్రత, మంచినీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.దేవరకద్ర, చిన్నచింతకుంట గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 40 మంది పంచాయతీ కార్యదర్శులతో పాటు పారిశుద్ధ్య కార్మికులు జాతర విధులను నిర్వహిస్తారని ఆయన తెలిపారు .పారిశుద్ధ్య పనులపై అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి నసిరుద్దీన్, ఆలయ ఈవో మహేశ్వర్ రెడ్డి, సీసీ కుంట, దేవరకద్ర ఎంపీడీవోలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ఎంపీఓ అనిల్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ గౌడ్ లొంగుబాటు : 523 సర్వే నెంబర్‌లో భూదందాపై కేసు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని క్రిష్టియన పల్లి సర్వే నెం. 523లో ప్రభుత్వ స్థలాలను పట్టాలుగా మార్చి బోగస్ సర్టిఫికేట్లను సృష్టించి అమ్ముకున్న కేసులో మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ సోదరుడైన వి. శ్రీకాంత్ గౌడ్ పోలీసులకు లొంగిపోయాడు. మహబూబ్‌నగర్ రూరల్ పోలీ స్‌స్టేషన్‌లో నమోదు అయిన ఎఫ్‌ఐఆర్‌లో ఎ4 నిందితుడిగా శ్రీకాంత్ గౌడ్‌పై కేసునమోదుఅయింది. ఈ కేసులో ఇప్పటికే టిఆర్‌యస్ కౌన్సిలర్ రాజుతో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రూరల్ సిఐ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెట్రోలు బంకుల్లో ఎలాంటి మోసాలు జరుగుతుంటాయి?

### - వాటిని ఏ విధంగా గుర్తించాలి? - జంప్ ట్రిక్ ఎలా పనిచేస్తుంది?



**దరూర్ మేజర్ న్యూస్ :** పెట్రోల్ బంక్కు వెళ్లాక మీటర్ గమనిస్తే రీడింగ్ (0) సున్నా చేస్తారు. అది మనకు కనిపిస్తుంది. పెట్రోల్ నింపడం ప్రారంభించగానే.. అంతా బాగానే ఉంది అని వినియోగదారులు లైట్ తీసుకుంటారు. అప్పుడే మోసాలకు పాల్పడతారని నిపుణులు చెబుతున్నారు. పెట్రోల్ కొట్టడం ప్రారంభించగానే 1,2,3 రీడింగ్ కనిపించకుండా నేరుగా 5,6,7,8 కు జంప్ అవుతుందట. ఇలా చేయడం వల్ల మీకు రావాల్సిన పెట్రోల్ కన్నా తక్కువగా వస్తుందని అంటున్నారు. అందుకే జాగ్రత్తగా రీడింగ్ గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు.

***షార్ట్ ఫ్యూయలింగ్ ..*** పెట్రోల్ బంక్ వాళ్లు చేసే మోసాల్లో షార్ట్ ఫ్యూయలింగ్ ఎక్కువగా కనిపిస్తుంది. దీనిని సింపుల్గా చెప్పాలంటే, మిమ్మల్ని మాటల్లో పెట్టి తక్కువ ఇంధనం నింపి, ఎక్కువ డబ్బులు వసూలు చేస్తుంటారు. ఉదాహరణకు మీరు రూ.100 విలువైన పెట్రోల్ అడిగినప్పుడు.. అటెండెంట్ మీటర్ను జీరోకు సెట్ చేసి, ఫ్యూయెల్ నింపాల్సి ఉంటుంది. కానీ అతడు అంతకుమందు కొట్టిన రూ.50 రీడింగ్ వద్ద నుంచి ప్రారంభిస్తాడు. అప్పుడు మీరు రూ.100 చెల్లించి, కేవలం రూ.50 విలువైన ఇంధనాన్ని మాత్రమే పొందుతారు. ఇలా కాకుండా ఉండాలంటే ఇంధనం నింపే సమయంలో కచ్చితంగా మీటర్ జీరోకు సెట్ చేసిన తరువాత మాత్రమే పెట్రోల్ లేదా డీజిల్ను నింపించుకోవాలి.

***కార్ దిగి పెట్రోల్ కొట్టించుకోవాలి ..*** కార్లలో ఫ్యూయల్ ఫిల్ చేసుకునే చాలా మంది వాహనం కిందకు దిగరు. లోపల నుంచి డబ్బులు చెల్లించి కొట్టించుకుంటారు. ఇలాంటి వారిని లక్ష్యంగా చేసుకుని మీటర్ రీడింగ్ మార్చకుండానే ఫిల్ చేస్తుంటారని నిపుణులు అంటున్నారు. కాబట్టి ఎప్పుడు పెట్రోల్ కొట్టించినా కారు దిగి మీటర్ దగ్గరు వెళ్లి పోయించుకోవాలని సూచిస్తున్నారు.

***మెషీన్ మధ్యలో ఆగకూడదు ..*** పెట్రోల్ పోసే వ్యక్తి మెషీన్ను తరచుగా నిలిపివేస్తుంటే మోసం చేస్తున్నట్లుగానే భావించాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల పెట్రోల్ తక్కువగా వస్తుందని అంటున్నారు. ఇలా అనుమానం వచ్చిన సమయంలో అవసరమైతే పెట్రోల్ను పరీక్షించమని బంక్ యజమానులను డిమాండ్ చేయాలని సూచిస్తున్నారు. ఇవే కాకుండా పెట్రోల్ మెషీన్ వేగంగా పనిచేస్తున్నా, పెట్రోల్ తక్కువగా వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

***రౌండ్ ఫిగర్ వద్దు ..*** మనలో చాలా మంది రూ.100, 200, 500, 1000 ఇలా రౌండ్ ఫిగర్గా పెట్రోల్ను కొట్టిస్తుంటారు. ఇలా పోయించుకోవడం వల్ల సులభంగా మోసం చేస్తారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముందుగానే పెట్రోల్ మెషీన్లో చిప్స్తో సెట్టింగ్ చేసి ఇంధనం తక్కువగా వచ్చేలా చేస్తారని వివరించారు. కాబట్టి వీలైనంత వరకు రౌండ్ ఫిగర్గా పెట్రోల్ కొట్టించుకోకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు.

***పాత మెషీన్లతో జాగ్రత్త! ..*** ఇంకా కొన్ని ప్రాంతాల్లో పాత మెషీన్లనే వినియోగిస్తుంటారు. ఇలా పాత మెషీన్లు ఉన్న బంకుల్లో జాగ్రత్తగా ఉండాలని.. వీటిలో ఎక్కువగా మోసాలు జరుగుతున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే డిజిటల్ మీటర్లు ఉన్న పెట్రోల్ బంకుల్లో కొట్టించుకోవడం ఉత్తమం.

***నాజిల్ను వెంటనే తీయకూడదు ..*** ఇంకా చాలా మంది పెట్రోల్ బంక్ అటెండెట్స్ ట్యాంక్ నుంచి త్వరగా నాజిల్ను బయటకు తీస్తుంటారు. ఇలాంటి సమయంలో అనుమానం వ్యక్తం చేయాలని నిపుణులు చెబుతున్నారు. మెషీన్, మీటర్ పూర్తిగా ఆగిన తర్వాతనే ట్యాంక్ నుంచి నాజిల్ బయటకు తీయాలని వారికి ముందుగానే చెప్పాలని సూచిస్తున్నారు.

***ఇలా చేయండి ..*** ఒకవేళ మీరు 5 లీటర్ల పెట్రోల్ నింపించుకుంటుంటే.. అప్పుడు అక్కడ ఉన్న కొలత పరికరాన్ని ఉపయోగించాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల మోసపోకుండా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో కొలత పరికరం కూడా సరిగ్గా ఉందా లేదా అని చెక్ చేసుకోవాలని వివరించారు.

***కల్తీ అనుమానం వస్తే ..*** కొన్నిసార్లు కల్తీ పెట్రోల్ కూడా పోస్తుంటారు. ఒకవేళ పెట్రోల్ కల్తీ అయినట్లు అనుమానం వస్తే వెంటనే లిట్మస్ పేపర్తో పరీక్షించాలని సూచిస్తున్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 1986 ప్రకారం.. పెట్రోలు బంకు యాజమాన్యం లిట్మస్ పేపర్లను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలి. లిట్మస్ పేపర్ పై కొన్ని చుక్కల పెట్రోల్ పోయాలి. అది పూర్తిగా ఆవిరైన తరువాత, పేపర్పై ఎలాంటి మరకలూ కనిపించకపోతే అది స్వచ్ఛమైన పెట్రోల్ అని అర్థం చేసుకోవచ్చుట. ఒక వేళ పెట్రోల్ ఆవిరైపోయిన తరువాత పేపర్పై మరకలు ఉంటే అది కల్తీ పెట్రోల్ అని నిర్ధరించుకోవాలని అంటున్నారు.

***పెట్రోల్ బంక్ వాళ్లు మోసం చేస్తే ఏం చేయాలి? ..*** ఒకవేళ పెట్రోలు బంకుల్లో జరిగే మోసాలపై కంప్లైట్ ఇవ్వాలంటే.. పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ లేదా సంబంధిత ఆయిల్ కంపెనీ వెబ్సైట్లోనూ సదరు పెట్రోల్ బంక్పై ఫిర్యాదు చేయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ అలా కాకుంటే అక్కడ ఉండే కంప్లైంట్ బుక్లోనూ ఫిర్యాదు రిజిస్టర్ చేయవచ్చు. ప్రతి ఆయిల్ కంపెనీ, ప్రతి పెట్రోల్ బంక్లోనూ ఒక కంప్లైంట్ రిజిస్టర్ బుక్కు అందుబాటులో ఉంచుతుంది. ఆడిట్, తనిఖీల సమయంలో వాటిని సమీక్షిస్తుంటుంది.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో వానాకాలం వరిధాన్యము సేకరణకు సంబంధించి ధాన్యం కొనుగోలు కమిటీ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా వానాకాలం వరి ధాన్యం కొనుగోలు చెపట్టాలని సూచించారు. గ్రేడ్ - ఎ రకానికి క్వింటాలుకు 2320/- సాధారణ రకానికి 2300/- మద్దతు ధర ఇవ్వానున్నట్లు తెలిపారు. జిల్లాలో 2.00 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. ధాన్య%శీ% కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో ( 59 ) కేంద్రాలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. అవసరం మేరకు కొనుగోలు కేంద్రాలు పెంచుతామని అన్నారు. ముందుగా రైతులకు టోకెన్లు జారీ చేసి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరం మేరకు గన్ని బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున చెక్ పోస్ట్ ల గట్టి నిఘాఏర్పాటు చేసి పర్యవేంక్షిచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ కొలిచే యంత్రాలు, తర్పాలిన్లు, గన్నీ బ్యాగులు, త్రాగునిరు మరుగుదొడ్లు వంటి కనీస వసతులు ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్ చందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ అయ్యపు రెడ్డి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి, డి.ఎస్.పి, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ తరలి వెళ్లిన మున్సిపల్ కార్మికులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ ఒప్పంద,ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో నారాయణపేట మున్సిపల్ నుండి చలో హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం దగర జరిగే మహాధర్నాకు ఈరోజు బయలుదేరి వెళ్లారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మహాధర్నకు వెల్తున్న వాహనాలను శుక్రవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణాలలో పరిశుభ్రత, మంచినీరు అందించడం, వీధి దీపాలను వెలిగించడం తదితర విభాగాల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని. శ్రమ దోపిడి గురవుతున్నారు ఆందోళన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పరిపాలనలో కార్మిక వర్గం అరిఘోషకు గురైందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ తరలిన వెళ్లినా వారిలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు హనుమంతు, కోశాధికారి సాయిలు ,నాయకులు గోపి ,నరసింహ, గోవిందు, తదితరులు ఉన్నారు.

## ఫిరోజ్ ఖాన్ మరణం కుటుంబానికి తీరని లోటు
### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఫిరోజ్ ఖాన్ మరణం కుటుంబానికి తీరనిలోటని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాన్వాస్ ఖాన్ సోదరుడు ఫిరోజ్ ఖాన్ తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి మరో ధైర్యం కల్పించారు, సోదరుడు మృతి జీర్ణించుకోని షాన్వాస్ ఖాన్ ఎమ్మెల్యేను అలింగణం చేసుకొని బోరున విలపించారు, కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, ఆయన వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, జిల్లెల్ల రాములు, ఎజాస్, రాకేష్, వెంకటయ్య గౌడ్, రాహుల్, రమకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు విద్యపై శ్రద్ధ వహించాలి



**కోస్గి మేజర్ న్యూస్:** విద్యార్థులు విద్యపై శ్రద్ధ వహిస్తూ తమ విలువైన జీవితాలను బాగు చేసుకునేందుకు ఒకేషనల్ విద్య ఎంతో ప్రాధాన్యత ఉంటుందని నారాయణపేట జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి సుదర్శన్ రావు అన్నారు. శుక్రవారం కోస్గి పట్టణంలోని అంబేద్కర్ వొకేషనల్ పారా మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. నేటి రోజుల్లో వయస్సు, విద్యను ప్రామాణికంగా తీసుకుంటే ఈ వృత్తి విద్య కోర్సులు విద్యార్థుల జీవితాలను ఉన్నత స్థితికి తీసుకు పోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాల్మన్ రాజ్, నోడల్ ఆఫీస్ సుపరేటెండెంట్ హర్షవర్ధన్, కళాశాల వాయిస్ ప్రిన్సిపాల్ మంజుల. బాబుజాగ్జీవన్ కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, అధ్యాపకులు రవికిషోర్ రెడ్డి, సుశీల, సౌజన్య, రాజు. వెంకటేష్. విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా అంజయ్య



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ (ఎఫ్ఏసి)గా %వీ%. అంజయ్య ను నియమిస్తూ ఉన్నతవిద్యా మండలి ఉత్తర్వులు జారీ చేసింది. అంజయ్య ప్రస్తుతం ఇదే డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తు న్నాడు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కళాశాలలో 6 సంవత్సరాలుగా పనిచేస్తున్నందున కళాశాల స్థితిగతులపై పూర్తి స్థాయి అవగాహన ఉందని కళాశాల ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు.

## పురపాలక సంఘంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పురపాలక సంఘం పరిధిలోని వార్డులో ప్రతి శుక్రవారం "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం పరిధిలోని 16 వ వార్డులో "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమంలో కోస్గి పురపాలక సంఘం కమిషనర్ నాగరాజు, మేనేజర్ యాదయ్య, వార్డు అధికారులు వార్డులలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రజలు సీజనల్ వ్యాధులు అయిన మలేరియా మరియు డెంగ్యు లాంటి వ్యాదులను రాకుండా అరికట్టుటకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా బహిరంగ ప్రదేశాలలో మంచినీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి నిల్వ నీటిని ఎప్పటికప్పుడు తొలగించువాలని కోరారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు చెత్త చెదరాలను తొలగించుకో వాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశుగణనను కచ్చితత్వంతో చేపట్టాలి -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** 21వ జాతీయ పశు గణన ప్రారంభం సందర్భంగా జిల్లాలో పశుగణనను కచ్చితత్వంతో చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లావ్యాప్తంగా కచ్చితత్వంతో గణాంకాలు నమోదు చేయాలని అధికారులకి, సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పశు గణన వాల్పోస్టర్లు, నియమావళి పుస్తకాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. పశు గణన ప్రక్రియలో పాల్గొని సిబ్బంది వివరాలను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్‌తో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో నాలుగు నెలల పాటు 20 మండలాలు, 4 మునిసిపాలిటీలు పట్టణ ప్రాంతాల్లో పశుగణన జరుగుతుందన్నారు. ఇందుకు 20 మంది పశుగణనకర్తలు, 78 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గణనకర్తను కేటాయించామని, జిల్లాలోని అన్ని కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు,మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్లో నమోదు చేయనున్నట్లు కలెక్టర్కు పశుసంవర్ధక శాఖ అధికారులు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవు తాయన్నారు. ఈ నేపథ్యంలో పాడిరైతులు గణనకర్తలకు కచ్చితమైన వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులను కోరారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి వి రమేష్,ఏడి డాక్టర్ జ్ఞాన శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు సర్జన్లు , డాక్టర్ రాజేష్, డాక్టర్ జీవిత, ప్రవీణ్, సంతోష్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సన్నహక సమావేశాన్ని జయప్రదం చేయండి
### - బిఎస్సీ ఉప కులాల రాష్ట్ర అధ్యక్షుడు ఇరువాటి శ్రీనివాసులు



**చారకొండ, మేజర్‌న్యూస్ :** ఈనెల 30 జడ్చర్లలో జరిగే మందకృష్ణ మాదిగ సన్నహక సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడు సిరువాటి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణకై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో సెప్టెంబరు 15న సుప్రీం కోర్టు తీర్పును రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను మరిచి డీఎస్సీ పోస్టింగ్ పూర్తి చేసినందుకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉమ్మడి మమాబూబ్నగర్ జిల్లా జడ్చర్లలో సన్నహక సమావేశం. నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈసన్నహక సమావేశానికి ఎస్సీల్లోని ఉపకులాలు, బేడ బుడగ జంగాలు, మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల రాష్ట్ర కార్యదర్శి ఎడవల్లి భాస్కర్, బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరువాటి రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి. తిరిగిరి శ్రీను, బేడ బుడగ జంగాల మండల అధ్యక్షుడు కొండపల్లి రామస్వామి, కొండపల్లి శ్రీను, వానరాశి సైదులు, కొండపల్లి కొండలు, వానరాశి శ్రీను, కొండపల్లి రాములమ్మ, వస్త్రాం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలి
### - పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు సాయికుమార్



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వము అనుసరిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమా ర్ అన్నారు జిల్లా కేంద్రంలోనీ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఆర్థిక పరమైన అవస్థలుఎదుర్కొంటున్నారని ,ఇంటర్ ,డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ ,ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టీ.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదివే హాస్టల్స్ మరియు రెసిడెన్షియల్సులలో పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ ,కాస్మోటిక్ చార్జీలు, స్కాలర్షిప్ లు పెంచకపోవడం పాలకులకు విద్యగరం పట్ల అలాంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. హాస్టల్స్ లలో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ,కాస్మోట్ చార్జింగ్ పెంచకపోవడంతో పౌష్టికాహార లోపంతో కూడిన ఆహారం తినలేక అర్ధాకలితో అలమటిస్తున్నారని, హాస్టల్స్ ,రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు లేక ఇరుకు గదులలో చెప్పుకోలేని అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగం పై సమగ్ర విచారణ చేపట్టాలి
### - ఖాళీగా ఉన్న డిసిపిఓ పోస్టు వెంటనే భర్తీ చేయాలి
### - కలెక్టరేట్ ఏవో జయసుధకి వినతిపత్రం అందజేసిన ప్రజాసంఘాల నాయకులు



**నారాయణపేట మేజర్ న్యూస్:** గత 2022 2023 సంవత్సరంలో నారాయణపేట జిల్లా బాలల సంరక్షణ జిల్లా అధికారిగా పనిచేసిన డీజే కుసుమ లత అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని శుక్రవారం రోజు కలెక్టరేట్ ఏవో జయసుధకి ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్షులు బాలప్ప సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ జిల్లాలో బాలల సంరక్షణ కోసం శిశు సంక్షేమ శాఖ పరిధిలోని డిసిపిఓ పోస్టు తక్షణమే భర్తి చేయాలని కోరారు, అదేవిధంగా గతంలో డీసీపీఓ గా పని చేసిన డీజే కుసుమలత అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . జిల్లా బాలల సంరక్షణ అధికారిగా కొనసాగుతూనే గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ కళాశాలలో రెగ్యులర్ పీజీ చేశారని పది రోజులకోసారి విధులకు హాజరవుతూ గతంలో ఉన్న డి డబ్ల్యూ వేణుగోపాల్ సహకారంతో నెల మొత్తం వేతనం పొందిందని అదేవిధంగా అధికార దుర్వినియోగంకు పాల్పడిందని కనుక ఆమెపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు .ఈ విషయం అప్పట్లో పత్రికలలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందని పత్రికల్లో వచ్చిన క్లిప్పులు ఏఓ కి చూయించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి జిల్లా అధ్యక్షులు పవన్ మరియు నాయకులు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
26 అక్టోబరు 2024

## గోవింద నామావళికి తరలిన మహిళలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తిరుమలలో రెండు రోజుల పాటు జరిగే గోవింద నామావళి కార్యక్రమానికి జిల్లా నుంచి బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం 40 మంది మహిళలు తిరుమలకు బయలదేరారు. తిరుమలలో జాతీయ ఆధ్యాత్మిక సదస్సుకు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో రెండు రోజుల పాటు 26, 27 తేదీల్లో గోవింద నామావళి నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో పాల్గొనడానికి మహిళలు బయలుదేరారు.

## బిసిలకు అన్యాయం చేసే జిఓ 29 రద్దు చేయాలి : నందు నామజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బిసి లకు తీవ్ర అన్యాయం చేసే జి ఓ నెంబర్ 29 నీ వెంటనే రద్దు చేయాలని నారాయణపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ బార్ అసోస యేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు నందు నామాజీ ఒకప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ జి ఓ వల్ల నైపుణ్యం ఉన్న బిసి అభ్యర్థులకు ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈజిఓ కారణంగా 50 శాతం ఉన్న బిసిలకు 50 శాతం రిజర్వేషన్ దక్కితే 15 శాతం ఉన్న అగ్రవర్గాల అభ్యర్థులకు 50 శాతం రిజర్వేషన్లు దక్కుతాయని ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. బిసి లకు అన్యాయం చేసే 29 జిఓను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## బిజెపి సభ్యత్వ నమోదు : జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పసుపుల గ్రామంలో జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ చేపట్టిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డోకూరు తిరుపతి రెడ్డి. సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ వేణుగోపాల్. ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీరామ్. రమేష్. వెంకటేష్. రాజేష్. నిఖిల్. నరేష్. కిషోర్. శేఖర్ రెడ్డి హనుమంతు. నరసింహా. చారి తదితరులు పాల్గొన్నారు.

## పశుగణన గోడ పత్రికను విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** 21 వ అఖిల భారత పశుగణన ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పశుగణన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ విడుదల చేశారు. జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డా. ఈశ్వర్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో పశువైద్యాధికారులు డా.అనిరుద్ ఆచార్య, డా. శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా ప్రజలు ప్రతి పశువును మీ వద్దకు వచ్చిన సిబ్బంది తో నమోదు చేయించి వారికి సహకరించగలరు. ఇట్టి సమగ్ర పశు గణన ను చేయించడం వలన రాబోయే కాలంలో పశువుల ఆరోగ్య పరిస్థితిమెరుగు పరిచి వాటి ద్వారా ప్రజలు ఆర్థికంగాఎదగడానికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు.

# నష్టపోయిన పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

**- రైతు రుణమాఫీ అంతంత మాత్రమే.. అందని ద్రాక్షగా రైతుబంధు**

**- తెలంగాణ ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయం - దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



**కొత్తకోట మేజర్ న్యూస్ :** జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా జిల్లాలో కురిసిన వర్షాలకు రైతులు నష్టపోయారని అందువలన అధికారులు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో అసలు వ్యవసాయ అధికారులు పనిచేస్తున్నారా లేదని.. అకాల వర్షాలు అల్పపిడనంతో రైతులు నష్టాలతో అల్లాడుతుంటే ఒక్క అధికారి.. లేదా నాయకుడు రైతులను పరమర్శించిన పాపన పోలేదని విమర్శించారు. అంతేకాకుండా రాష్ట్రంలో రైతు రుణమాఫీ అంతంతమాత్రంగానే అమలయిందని..నేడు రైతు భరోసా ఎంతమంది రైతుల ఖాతాలో జమ చేశారో ప్రభుత్వం ప్రజలకు తేవ్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ప్రభుత్వం అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారో ప్రజలకు తెలియజేయలని కోరారు. ప్రజాల సమస్యలను గాలికి వదిలిసి దయ్యాలు వేదాలు వల్లించినట్టు.. రైతుల సమస్యల పట్ల కనీసం మాట్లాడకపోవడం చాలా విడురంగా ఉందన్నారు. ఇకానైనా పాలకులు ప్రగల్భాలు పక్కన పెట్టి ప్రజా సమస్యల పట్ల దృష్టి సారించి ప్రజా సంక్షేమ అభివృద్ధిని కొనసాగించాలని కోరారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బందికి శుక్రవారం జిల్లా కేంద్రంలో వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందనీఅదనపు ఎస్పీ రియాజ్ తెలిపారు. టాపిక్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు సమాజంలో పోలీస్ ప్రతిష్టను మెరుగుపరచడంలో పోలీసుల పాత్ర అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడంజరిగిందన్నారు. అలాగే ఎస్సై నుండి పై స్థాయి అధికారి వరకు దృఢమైన శరీరంలో దృఢమైన మనసు అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రియాజ్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో సంఘవిద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసుల స్మృతి గా వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పోటీలకు వీరి పేర్లను జిల్లా నుండి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలను అందరూ పోలీస్ అధికారులు సద్వినియోగం చేసుకొనిరాష్ట్రస్థాయిలోబహుమతులు కూడా పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన పేట జిల్లా డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి శనివారం పర్యటించనున్నారు అని, 11 గంటలకు మద్దూరు వచ్చి,పట్టణ కేంద్రంలో గుండెపోటుతో మరణించిన కల్లప్‌సతీష్ కుటుం బాన్ని పరామర్శిస్తారన్నారు అనంతరం12 గంటలకు కొడంగల్ వెళ్లి ఆ తర్వాత హైదరాబాద్ వెళ్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత స్వీకరించిన నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల కోసం అమలుపరుస్తున్నారనితెలిపారు. కొడంగల్ నియోజకవర్గం అనేది తెలంగాణ రాష్ట్రానికి ఒక రోల్ మోడల్‌గా మారిపోతుందని గుర్తు చేశారు. ప్రతి రైతుకు రుణమాఫీతో పాటు రైతుబంధు కూడా అందజేయబడుతుందని అన్నారు. నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు అతి త్వరలో ప్రారంభమౌతాయని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజలకు సాగు త్రాగునీరు నిరంతరం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు పిఎసిస్ చైర్మన్ గూళ్ళ నర్సింలు మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి నారాయణపేట జిల్లా ఓబీసీ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య ఉమ్మడి మాగనూరు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి పటేల్ శ్రీను మరికల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంజి ,ఏ ప్రవీణ్ కుమార్ రెడ్డి అల్లిపూర్ మాజీ సర్పంచ్,రమేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,చిన్న మల్లికార్జున్, నందిపాడ్ వెంకటేష్,నిడ్జింత విజయ్ కుమార్ గూళ్ల రవికుమార్ రఘు యాదవ్ , రామకృష్ణ రెడ్డి సంజీవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను అరికట్టుటకు సహకరించాలి : డిపిఓ. సురేష్ కుమార్



**అమరచింత, మేజర్ న్యూస్:** బాల్యవివాహాలను అరికట్టేందుకు గ్రామాలలో ప్రజలందరూ అధికారులకు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ కోరారు. శుక్రవారం అమరచింత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాలల పరిరక్షణ కమిటీల ఎంపిక సమావేశాన్ని నిర్వహించారు. అమరచింత మండల పరిధిలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ. సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో బాల్య వివాహాల నిరోధానికి ప్రజలకు అవగాహన కల్పించేటట్లు బాలల పరిరక్షణ కమిటీలు కృషి చేయాలని ఆదేశించారు. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాల అబ్బాయిలకు వివాహాలు జరిపించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో బాల్యవివాహాలను జరిపిస్తున్నట్లు సమాచారం అందినట్లయితే వెంటనే ఆ వివాహాలను ఆపాలని గ్రామ కమిటీలకు డిపిఓ సూచించారు. గ్రామాలలోని అంగన్వాడి టీచర్లు కూడా ఎప్పటికప్పుడు బాల్యవివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని సురేష్ కుమార్ ఆదేశించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలందరూ గ్రామ బాలల పరిరక్షణ కమిటీలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీ ఓ నరసింహయ్య, అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించిన తెరాస సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కిషన్ రావు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విజయశాంతి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, శివకుమార్ జూనియర్ లైన్మెన్ లను మండల తెరాస సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కిషన్ రావు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ముమ్ముందు యువత కష్టపడి వీరిని అదర్శంగా తీసుకొని మంచి చదువులు చదివి ఉద్యోగాలు పొందాలన్నరు ఇట్టి సన్మాన కార్యక్రమంలో మోహన్ రెడ్డిరిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ,సాయిరెడ్డి,నాగప్ప, తిరుపతి,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం కే .డి .ఆర్ నగర్ 32 వ వార్డు కౌన్సిలర్ పెండేమ్ నాగన్న యాదవ్ కూ తురు పెండేమ్ శ్రావ ణి ఈ సంవత్సరం %వీ.దీ.దీ.ా% సీటు ప్రతిమా మెడికల్ కాలేజి కరీంనగర్ లో రావడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన ఇంటి దగ్గర శాలువాతో అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు పెండేమ్ కురుమూర్తి యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమళ్ళ అశోక్, పెండేమ్ శ్రీనివాసులు యాదవ్, జోహెబ్ హుసేన్, చిట్యాల రాము, మనోపాడు వెంకటయ్య, మోహన్, బొట్టు శ్రీను, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు నారాయ ణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు ఈ నెల 20న కొత్త గార్లపల్లి రోడ్డులో నిర్వహించిన ,పది కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో మక్తల్ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు భార్గవి, లావణ్య, పల్లవి ,రోహిత్ 14 సంవత్సరాల లోపు రోడ్డు స్పీడ్ సైకలింగ్ పోటీలలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ డివి .చారి, .పి ఈ టి సి. అమ్రేష్ విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు నవంబర్ 4 నుండి 6 వరకు జనగాం జిల్లా కేంద్రంలో జరుగు సైకిల్ పోటీలలో పాల్గొంటారని పీఈటి అమ్రేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాకలెక్టర్‌ను కలిసిన నూతన టిజిఓ సంఘం సభ్యులు

**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టిజిఓ) కమిటీ సభ్యులు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ సభ్యులు ఉద్యోగుల అంశాలతో పాటు జిల్లా అభివృద్ధి పనులలో భాగస్వామ్యం అందించాలని సూచించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో టిజిఓ ప్రెసిడెంట్ ఎం.డి. రహీముద్దీన్, కార్యదర్శి శశిధర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కె. వెంకట రాజారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రామచంద్రప్ప, భీమ్లా, సతీష్ కుమార్ రాజేశ్వరి జాయింట్ సెక్రెటరీ రామాంజనేయులు గౌడ్, మహమ్మద్ కలీం, ట్రెజరర్ వెంకటరెడ్డి, సెక్రటరీ డా. యామిని సాయి, ఆఫీస్ సెక్రటరీ రాయుడు, కల్చరల్ సెక్రటరీ పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## జలశక్తి అభియాన్ కేంద్ర బృందం సైంటిస్ట్ మధుసూదన్ పర్యటన



**ధరూర్ మేజర్ న్యూస్ :** ధరూర్, గట్టు మండలాలలో చేపడుతున్న పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావుతో కలిసి పరిశీలించారు. జల శక్తి అభియాన్ కింద గ్రామాలలో వర్షపు నీటిని ఒడిసిపట్టే పనులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ, భావితరాలకు నీటి కొరత లేకుండా స్వచ్ఛమైన త్రాగునీరు అందించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నారి శక్తి సే జనశక్తి అనే నినాదంతో నీటి సంరక్షణలో మహిళలు భాగస్వాములు కావాలని అన్నారు. గ్రామంలో చేపడుతున్న రూఫ్ గార్డెన్ నీటిని నిల్వ చేసే విధానాన్ని అలాగే గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నేటి పొదుపు, నేటి అవసరాలపై ప్రతిజ్ఞ లభించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రహీముద్దీన్, శ్రీనివాస్, ఎంపీడీవో చెన్నయ్య, ఏపీఓ లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ డాక్టర్లు వద్దు ఆర్ఎంపీలే ముద్దు అంటున్న ప్రజలు

- వైద్య వృత్తిని కాసుల వృత్తిగా మార్చుకుంటున్న ఐజ డాక్టర్లు
- ఎంబిబిఎస్ డాక్టర్లు అన్న మాటే కానీ చికిత్స విషయంలో ఆర్ఎంపీల కన్నా దారుణం
- రాత్రి 7:00 అయింది అంటే చాలు ఏడుస్తున్న పట్టించుకోని ప్రైవేట్ ఆస్పత్రులు
- రెఫరల్ డాక్టర్లుగా మారిపోయిన ఎంబిబిఎస్ డాక్టర్లు, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో సుమారు పేరుమోసిన ప్రైవేట్ ఆస్పత్రులు పది ఉన్నాయి. అన్ని ఆసుపత్రులలో ఎంబిబిఎస్ డాక్టర్లు ఉన్నారు 24 గంటలు అన్నివేళలా వైద్య సదుపాయాలు ఉంటాయి. అది బోర్డులు పెట్టి కేవలం పబ్లిసిటీ దగ్గరే ఆగిపోయారు. కిరాణం దుకాణములన్న మేలు ఆస్పత్రులు మాత్రం సాయంత్రం ఎనిమిది అయింది అంటే చాలు షట్టర్లు మూసి వెళ్ళిపోతున్నారు. ఏదైనా అత్యవసర సమస్యల్లో నుండి రోగులు వస్తే వెంటనే కమీషన్లకు రిఫరల్ అమౌంట్ కు ఆశపడి సమీప పట్టణమైన కర్నూల్, గద్వాల్, మహబూబ్నగర్ తదితర ప్రాంతాలకు రోగులను పరిగెత్తిస్తున్నారు. అవసరం లేకపోయినా సర్జరీ చేయించుకోవాలి మన ఊర్లో సదుపాయాలు లేవు అక్కడికి వెళితే బాగుంటుంది అని భయపెట్టి పంపిస్తున్నారు. చేసేదేమీ లేక ప్రాథమిక చికిత్స కూడా తీసుకోకుండా రవాణా సౌకర్యమే మంచిగ లేనీ రోడ్ల వెంట పరిగెడుతూ చాలామంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇంత జరుగుతున్న అధికారులకు విన్నవించిన పట్టించుకోకుండా విని విననట్టు చోద్యం చూస్తున్న అధికారులు. కాసులకు కక్కుర్తి పడుతున్న ఎంబిబిఎస్ డాక్టర్లు ప్రజలకు సరైన వైద్యం అందించడం లో వృత్తిని మరిచిపోయి కాసులను చూస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ ఆస్పత్రిలో పైన చర్యలు తీసుకుని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వారి నియమ నిబంధన ప్రకారం ఆస్పత్రిలో నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఐజ ప్రజలు కోరుతున్నారు. మా ప్రాణాలతో చెలగాటమాడుకోవడానికి మీకు ఎవరు హక్కు ఎవరిచ్చారు అంటూ ఎన్నోసార్లు డాక్టర్లను నిలదీసిన సందర్భాలు మనం మీడియాలో చూశాం. ఇంకొంత మంది ప్రాణాలు పోకముందే అధికారులు చొరవ తీసుకొని రాత్రి సమయంలో కూడా డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. ఒకవైపు ఆర్ఎంపీ డాక్టర్లు రాత్రింబవళ్లు కష్టపడుతూ ప్రజలకు సేవ చేస్తున్నారు ప్రజలు వారిని నమ్మి వెళుతున్నారు కానీ ఎంతవరకు ఆర్ఎంపీలకు వైద్యం తెలుసో తెలియదో అన్నది ప్రజలకు అవగాహన లేదు వాళ్ళు ఇచ్చిన మందులు వాడుతూ కొన్నిసార్లు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి అన్ని రకాలుగా అధికారులు విచారణలు చేసి ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా వారి ఆరోగ్యాము ను కాపాడాలని ఉన్నదాధికారులతో పాటు రాజకీయ నాయకులను ప్రజలు కోరుతున్నారు. ఒకవేళ ఆర్ఎంపీలే లేకపోతే ఇప్పటికీ ఐజలో ఇంకా ఎక్కువ ప్రమాదాలు సంబంధించిందని ఒక రోగి బంధువు విలేకరి తో అన్నారు. ఆరోజు ఆరెంపీ లేకపోతే అన్న ప్రాణమే పోతుండే సినిమాల్లో చెప్పినట్టు సరైన సమయానికి చికిత్స అందించారు కాబట్టి మేము ఈరోజు సర్జరీ చేసి మీ అన్నను బతికించామని లేకపోతె కష్టం ఉండే అని హైదరాబాద్ ఆస్పత్రిలో వైద్యులు అన్నారు అని రోగి బంధువు తెలిపారు.

## సౌత్ జోన్ పోటీలలో పియు సత్తా చాటాలి - విసి శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం క్రాస్ కంట్రీ పురుషుల క్రికెట్ స్త్రీల విభాగంలో క్రీడాకారులను సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఎంపికలను నిర్వహించామని యూనివర్సిటీ పీడీ డాక్టర్ వై శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ ఉపకళపతి జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సౌత్ జోన్ పోటీలలో పాలమూరు ఖ్యాతిని పెంచాలని అన్నారు. ఎంపికైన క్రీడాకారులు మంగళూరు యూనివర్సిటీ మైసూర్ యూనివర్సిటీలో నిర్వహించే సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొంటారు. క్రాస్ కంట్రీ పురుషుల విభాగంలో– శివ, ధర్మానాయక్, అశోక్, అరవింద ,హరికృష్ణ, ఉషనప్ప పాల్గొంటారు .క్రాస్ కంట్రీ స్త్రీల విభాగంలో మహేశ్వరి, రాజేశ్వరి, నందిని, జయలక్ష్మి, గాయత్రి, హైమావతి, పాల్గొంటారు. క్రికెట్ స్త్రీల విభాగంలో– నికిత, అనిత, జ్యోతిర్మయి ,మంజుల, నవ్య ,రజిత ,త్రివేణి, శ్వేత, హిందూ, లావణ్య, మహేశ్వరి ,కళ్యాణి ,ఒమేగా ,రుచిత, కృష్ణవేణి, లోకేశ్వరి, లక్ష్మీత, శిరీష, మీనాక్షి ,పద్మ, సంజన, రాథోడ్ పాల్గొంటారు. క్రీడాకారులు ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఉపకులపతి ప్రొఫెసర్ జిఎం శ్రీనివాస కోరారు .ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రవీణ, డాక్టర్ వై శ్రీనివాస్, డాక్టర్ సత్య భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : పురపాలక స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతయని పురపాలక ప్రత్యేక అధికారి లక్ష్మప్ప అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ లోని పదో వార్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మప్ప హాజరై ఆ వార్డులోని పరిసరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్ల దగ్గర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ వార్డులోని సిపిఎం ఆఫీస్ దగ్గర, ఆంజనేయ స్వామి, కందకం, శివ చౌడేశ్వరి ఆలయాల సమీపంలో పరిసరాలను మున్సిపల్ సిబ్బంది పరిశుభ్రం చేశారు. మున్సిపాలిటీలో చెత్తాచెదారం లేని మున్సిపాలిటీగా తయారు చేసుకోవాలని ప్రజలకు లక్ష్మప్ప అవగాహన కల్పించారు. మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని పురపాలక సిబ్బంది ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నూరుల్ నజీబ్, చైర్ పర్సన్ వి. మంగమ్మ, వైస్ చైర్మన్ జిఎస్. గోపి., ఆశ, అంగన్వాడి టీచర్లు, ఆర్పీలు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రాకపై ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**మద్దూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా మద్దూర్‌లోని షా గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా ఫోర్స్, ఉమ్మడి జిల్లా నుండి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్లాటున్స్, స్పెషల్ ఫోర్స్, రోప్ పార్టీలు, బీడీ టీమ్స్, ఆర్‌ఓపి పార్టీ లు మొత్తం 350 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. మద్దూర్‌లో ఏలిప్యాడ్ నుండి దివంగత మండల కాంగ్రెస్ నేత కల్లపు సతీష్ ఇంటి వద్ద వరకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని బందోబస్తుకి వచ్చినప్పుడు పోలీసులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును మొత్తం 08 సెక్టార్లుగా విభజించి డీఎస్పీలు ఇంచార్జీ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యంగా రూఫ్ టాప్ సెంట్రీలో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి పక్కాగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం ఎలి ప్యాడ్ నుండి మద్దూరు టౌన్ వరకు కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించడం జరిగింది. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, హెలిపాడ్ స్థలాన్ని సతీష్ ఇంటి దగ్గర పాత బస్టాండ్ ఏరియా ను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు రాములు, రియాజ్, డీఎస్పీలు సిఐలు, ఎస్సై లు,పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిర




**పాలమూరు మేజర్‌న్యూస్:** శిశు గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా న్యాయ సేవ సంస్థ అధికార కార్యదర్శి ఇందిర సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శిశుగృహ, చిల్డ్రన్ హోమ్ ను ఆమె సందర్శించారు. అక్కడ ఉన్న నీరు,వసతి సౌకర్యాలను, అందుతున్న అన్ని సదుపాయాలను పరిశీలించారు.నీరు,ఆహారం పరిశుభ్రంగా ఉండేవిధంగా చుట్టుప్రక్కల ఈగలు, దోమలు రాకుండ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలలను పలకరించి, యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం, వైద్యం సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాల రక్షభవన్‌లో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో సిడబ్ల్యుసి చైర్మన్, మెంబర్స్, డిసిపిఓ, సిడిపిఓ, అర్బన్ ,రూరల్, చైల్డ్ లైన్ అధికారులతో స్టేటహోమ్ లోని పిల్లల భవిష్యత్ గురించి చర్చించారు. గ్రామాలలో కి వెళ్లి పిల్లలకు, పెద్దలకు బాల్య వివాహాలపై, బాల కార్మిక చట్టాల పై న్యాయ అవగాహన కల్పించాలన్నారు. పిల్లల్ని అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని, పిల్లలు తెలియని వయసులోనే బాల నేరస్తులుగా మారుతున్నారని వివరించారు. బాలల హక్కులు,బాధ్యతలు తెలియజేయాలని సూచించారు.

## ఆడపిల్లలేని ఇల్లు చీకటితో సమానం

### సీనియర్ సివిల్ జడ్జి సబిత



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** చందమామలేని ఆకాశం, ఆడపిల్లలేని ఇల్లు రెండు చీకటిలాంటివే అని, ప్రతి ఇంట్లో వెన్నెల లాంటి ఆడపిల్లలు ఉండాలని, ఆడపిల్లలను సమాజం బ్రతకనివ్వాలని సీనియర్ సివిల్ జడ్జి సబిత అన్నారు. వేధింపులు, దాడులకు ఆడపిల్లలు భయపడొద్దని, ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె సూచించారు. శుక్రవారం ప్రపంచ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి సబిత చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం ఎంతో పురోగమిస్తున్నా ఇంకా బాలికలపై వేధింపులు, అక్రమ రవాణా జరగడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అవగాహన లోపం, పేదరికం తదితర కారణాలతో చదువుకునే వయస్సులో పనులకు పంపడం, 18 ఏళ్లు నిండకుండానే బాల్య వివాహాలు చేయడం లాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. నియంత్రణకు పోలీసు, మహిళా, శిశు సంక్షేమం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. బాలికలు విద్యార్థి దశ నుండే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. అనుకున్న లక్ష్యం చేరుకునే వరకు సాధన చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రులు,తమ ఉపాధ్యాయులకు ధైర్యంగా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వరూప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు మధుసూదన్ రావు, శ్యాం ప్రసాద్ రావు, రామచంద్ర ర్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, రాజు, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కురుమూర్తి స్వామి దేవస్థానం

### పాలకమండలి ప్రమాణ స్వీకారం

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో ఒకటైన మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలో సప్తగిరుల మధ్య వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన నూతన పాలక మండలి సభ్యులు చైర్మన్ ప్రమాణస్వీకారం శనివారం చేయనున్నారని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి మదనేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఇటీవల నూతన పాలకవర్గం ఏర్పాటుకు 14 మంది సభ్యులతో దేవాదాయ శాఖ జీవో జారీ చేసింది. నూతన పాలక వర్గంలో గౌని గోవర్ధన్ రెడ్డి, ఏ భారతి, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శేఖర్, భాస్కరా చారి, నాగరాజు, రాఘవేంద్ర, కమలాకర్, గౌని రాము, వన్నాడ గోపాల్, చక్రవర్ధన్ రెడ్డి, బాదం వెంకటేశ్వర్లు, ఎం రాము, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గౌని గోవర్ధన్ రెడ్డి శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన చైర్మన్ పదవి చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# ఫీజుల చెల్లింపుకు విద్యార్థులకు పనిష్మెంట్....!!

- విద్యార్థులను అస్త్రాలుగా వాడుతున్న యాజమాన్యాలు
- విద్యార్థులను మనోవేదనకు గురి చేస్తున్న పాఠశాల యజమాన్యాలు
- నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్
- ప్రవేట్ స్కూల్ యజమానులకు వెన్నుదండగా నిలుస్తున్న విద్యాశాఖ అధికారులు
- ప్రవేట్ పాఠశాలలో పర్యవేక్షణ చేయాలంటే విద్యాశాఖ అధికారులకు వణుకు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పోటి ప్రపంచంలో పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఏదైనా చేసేందుకు వెనుకాడడం లేదు. సాంకేతికంగా విద్య దినదినాభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో పిల్లలు అన్ని విధాల అభివృద్ధి చెందాలని తల్లిదండ్రులు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిని ఆసరా చేసుకున్న కొన్ని ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులను వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేశాయి. అరకొర వసతులు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఐఐటి ఫౌండేషన్ వంటి పేర్లు చెప్పి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతే అయినప్పటికీ పిల్లల భవిష్యత్తే ముఖ్యంగా భావిస్తున్న తల్లిదండ్రులకు వారి వారి స్తోమతలను బట్టి పాఠశాలల్లో చేర్పించుకున్నారు.ఆ విధంగా పాఠశాలలు పెంచిన ఫీజులు తల్లిదండ్రులకు యమపాశంగా మారుతున్నాయి. పాఠశాలల ఫీజులను వసూలు చేసేందుకు యాజమాన్యాలు పిల్లలను మనోవేదనకు గురి చేస్తున్నాయి. ఫీజులను వసూలు చేసేందుకు తల్లిదండ్రులను సంప్రదించకుండా పాఠశాలల్లో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే తల్లిదండ్రులతో చెప్పుకుని ఫీజులు కట్టేలా చేస్తారని ఉద్దేశంతో పిల్లలను అస్త్రాలుగా వాడుకుంటున్నారు. అటు తరగతి గదిలో తోటి విద్యార్థుల మధ్య ఫీజులు చెల్లించలేదని నిలబెట్టుతుండడంతో అవమానభారంతో మనోవేదనకు గురవుతున్నారు. ఏదేమైనాప్పటికీ ఫీజుల విషయంలో తల్లిదండ్రుల ను సంప్రదించాల్సిన యాజమాన్యాలు విద్యార్థులను హింసించడం సరికాదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయని అభిప్రాయాలు వెల్లువడుతున్నాయి. ఇప్పటికైనా ఫీజుల వసూలు విషయంలో విద్యార్థులను మానసిక ఆవేదనలకు గురి చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సిపిఆర్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రాణాలను కాపాడాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట మేజర్ న్యూస్:** సిపిఆర్ హృదయశ్వాసకోశ పునరుజ్జీవన చర్య కార్డియోపల్మోనరీ రిససిటేషన్ సీపీఆర్ శిక్షణను సద్వినియం చేసుకొని గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సమీపంలోని సింగారం వద్ద గల వృత్తి శిక్షణా కేంద్రంలో శు క్రవారం లైఫ్ సేవర్ అసోసియేషన్ ఢిల్లీ వైద్య నిపుణుల బృందంచే సిపిఆర్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించి మాట్లాడారు. ఒక వ్యక్తి గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా





ఊపిరితిత్తులు శ్వాస తీసుకోని స్థితిలో ఉన్ననప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు చేయు అత్యవసర ప్రక్రియనే సిపిఆర్ అని ఆమె తెలిపారు. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను రక్షించే విధానం ఇదని, తక్షణ హృదయాశ్వాసకోశ పునరుజ్జీవన చర్య ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడ వచ్చన్నారు. గుండె ఆగిపోయినప్పుడు లేదా మెదడుకు మరియు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తాన్ని ప్రసారం చేయడానికి చాలా అసమర్థంగా కొట్టుకున్నప్పుడు, గుండె ఆగిపోయినప్పుడు ఇది ఒక ప్రాణాన్ని రక్షించడంలో సహాయపడుతుందని, ప్రజలతో మమేకమై ఉండే అధికారులు ఉద్యోగులు సిబ్బంది సిపిఆర్ శిక్షణ తీసుకొని తమ చుట్టుపక్కల లో ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఈ ప్రక్రియ ద్వారా వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వైద్య బృందం డాక్టర్ రాకేష్, అనిల్ మిశ్రా, నీరా గుప్తా, సునీల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్డియోపల్మోనరీ పునరుజ్జీవనం అనేది ఛాతీ కుదింపులతో కూడిన అత్యవసర ప్రక్రియ , ఇది తరచుగాకృత్రిమ వెంటిలేషన్‌తో కలిపి లేదా నోటి నుండి నోటిని మాన్యువల్‌గా చెక్కుచెదరకుండా మెదడు పనితీరును మాన్యువల్‌గా కాపాడే ప్రయత్నంలో ఆకస్మిక రక్త ప్రసరణ, శ్వాసను పునరుద్ధరించడానికి తదుపరి చర్యలు తీసుకోబడుతుందనీ అందరికీ చూపించారు. శిక్షణలోనే చాలామంది ఉద్యోగులకు సిపిఆర్ ఎలా చేయాలో అనే దానిపై బొమ్మల ద్వారా చేసి చూపించారు. స్వయంగా జిల్లా కలెక్టర్ కూడా సిపిఆర్ ప్రక్రియను చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమానరుల,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, రెవిన్యూ సర్వే ల్యాండ్, మున్సిపల్, విద్యాశాఖ,పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా విద్యను భోధించాలి

### - ఎంవీఎస్ కళాశాలలో 9వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎంవిఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం 9వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశము కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కే పద్మావతి అధ్యక్షున నిర్వహించారు. ఈ సమావేశంలో పాలమూరు విశ్వవిద్యాలయం సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎం జనార్దన్ రెడ్డి, ఆన్లైన్లో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ప్రొఫెసర్ గోన నాయక్, ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం ప్రొఫెసర్ డి చెన్నప్ప, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నారాయణగూడ ప్రధానాచార్యులు డాక్టర్ ఎం విజయ కుమార్, డాక్టర్ పి రాములు, పాలెం కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ వజీర్ ,కృష్ణారెడ్డి పాల్గొన్నారు .సమావేశంలో పాల్గొన్న ఆచార్యులు మాట్లాడుతూ, కళాశాలలో గుణాత్మక విద్యను విద్యార్థులకు సమకూర్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి అమలుపరచాలని అన్నారు .విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకున్న తర్వాత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు .కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ విషయాలను అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యా ప్రణాళికను క్యాలెండర్ ప్రకారము అమలు పరచాలని సూచించారు .ఈ సమావేశంలో డాక్టర్ ఎస్ సురేష్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రంగ సూర్యనారాయణ ,డాక్టర్ మల్లికార్జున్, మెంబర్ సెక్రటరీ డాక్టర్ జి.సత్యనారాయణ గౌడ్, డాక్టర్ జి రవీందర్ రావు, డాక్టర్ కే కృష్ణమూర్తి విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు మున్సిపల్ కార్మికులు



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** చలో హైదరాబాద్ మహాధర్నాకు జడ్చర్ల మున్సిపల్ కార్మికులు శుక్రవారం తరలి వెళ్లారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా హైదరాబాద్ కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నాకు తరలి వెళుతున్నట్లుగా జడ్చర్ల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ తెలిపారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 2వ పిఆర్‌సిలో కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, కార్మికుల వేతనాల నుండి కటింగ్ చేసిన ఈపీఎఫ్ ఈఎస్ఐ రూపాయలు కార్మికుల వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని, రెండవ పిఆర్సి అమలు అయ్యే వరకు ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా నెలకు రూ.21వేల వేతనం అమలు చేయాలని కోరారు.

## భారతీయ కిసాన్ సంఘ్ గత్ప కమిటీ ఎన్నిక : అధ్యక్షుడుగా నరసప్ప



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ కార్యదర్శి సుభాష్ ఆధ్వర్యంలో గత్పలో శుక్రవారం కమిటీ ఎన్నిక నిర్వహించారు భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ అధ్యక్షునిగా బి నర్సప్పను కార్యదర్శిగా వెంకటప్ప ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నరసప్ప మాట్లాడుతూ ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని అదేవిధంగా వర్షానికి నష్టపోయిన కంది పంట పత్తి పంట జొన్న పంట రైతులకు దృష్టిలో ఉంచుకొని పంట నష్టపరిహారము పర్యవేక్షించి న్యాయం చేయాలనీ డిమాండు చేశారు రెండు లక్షల రుణమాఫీ ఇంకా 50 శాతం మందికి కాలేదన్నారు రైతు భరోసా కూడా వెయలేదన్నారు రైతులను ప్రభుత్వం మోసం చేయడం సరైనది కాదన్నారు కార్యక్రమంలో కిసాన్ సంఘ్ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మి దేవి ఉన్న బొమ్మల టాపాసులు పేల్చొ దు

### -కృష్ణ దర్మ రక్షణ సంస్థ జిల్లా అధ్యక్షులు మోనేష్ చారి



**దామర గిద్ధ మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా టపాసుల షాఫ్ యాజమాన్యాన్ని ఉద్దేశిస్తూ కృష్ణ దర్మ రక్షణ సంస్థ జిల్లా అధ్యక్షులు మోనేష్ చారి మాట్లాడుతూ జిల్లా అన్ని క్రాకర్ షాప్ యజమానులు ఏవైతే మీరు టపాకాయలు అమ్ముతున్నారో వాటి మీద దేవతల బొమ్మలు లక్ష్మి పటాకులు లాంటివి తేవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు మన దేవతలున్న పటాకులను మనమే కాల్చి ఇంట్లోకి వెళ్ళి లక్ష్మీ పూజ చేస్తే ఫలితం ఉండదన్నారు ఇప్పటికైనా హిందువులరా మనం చేస్తున్న తప్పు తెలుసుకొని దేవత బొమ్మలున్న క్రాకర్స్ తేవద్ధని కోరుతున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని యదలాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది ఎస్సై ఆ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం వడ్డే పెద్ద అంజన్న వయసు 58 సంవత్సరాలు రాంపూర్ గ్రామ నివాసి తేదీ శుక్రవారం . సాయంత్రం ఆరున్నర గంటలకు అమ్మాపూర్ గ్రామం నుండి తన స్వగ్రామమైన రాంపూర్ కు వెళుండగాబీ మార్గమధ్యలో ఎదులాపూర్ గ్రామం దగ్గర తను నడుపుతున్న స్కూటీ నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా నడుపుతూ తనకు తానుగా కింద పడటం వలన తలకు గాయాలైనవి వెంటనే చికిత్స నిమిత్తం మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడ నుండి నిమ్స్ ఆసుపత్రికి చేర్పించగా తలకు తగిలిన గాయాల నుండి కోలుకోలేక చికిత్స పొందుతూ చనిపోయినాడు. మృతుని కుమారుడైన వడ్డే గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి శవం వారి బంధువులకు అప్పగించి దర్యాప్తు చేపట్ట డం జరిగిందని ఎస్ఐ తెలిపారు

## దేవరకద్రలో ఆయుర్వేద దినోత్సవ వేడుకలు : డాక్టర్. శైలజ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు తొమ్మిదవ జాతీయ ఆయుర్వేదిక దినోత్సవం సందర్భంగా ఆయుర్వేద డాక్టర్ శైలజా రెడ్డి పాఠశాలలో ఉన్న బాలబాలికలకు ఆయుర్వేద మందులను గురించి అవగాహన కల్పించారు. వైద్య విధానము పై అవగాహన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.అని వారు తెలిపారు పాఠశాల విద్యార్థులకు ఆయుర్వేద మొక్కలపైన జ్వరానికి కానీ కాళ్ల నొప్పులు కానీ ఎన్నో రకాలకు ఆయుర్వేద చెట్లు చాలా ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద సిబ్బంది ఎంఎల్ ఆంజనేయులు. ఫార్మసిస్టు అనిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టును పరమర్శించిన టియు డబ్ల్యూజే రాష్ట్ర నాయకులు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొత్తకోట విలేకరి శ్రీనివాసులు చారిని టియుడబ్ల్యూ (ఐజేయు) రాష్ట్ర, జిల్లా నాయకులు పట్టణ స్థానిక నాయకులతో శుక్రవారం వారినివాసంలో కలుసుకొని పరమర్శించారు. చాలాకాలంగా పత్రికా వృత్తిలో సీనియర్ జర్నలిస్టుగా కొనసాగుతున్న శ్రీనివాసుస్ చారి లివర్ వ్యాధితో చికిత్స పొంది..ఇంటికి రాగ విషయం తెలుసుకొన్న టియుడబ్ల్యూ (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి.. రాష్ట్ర టియుడబ్ల్యూ (ఐజేయు) నాయకులు పౌర్ణ రెడ్డి ,వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు గౌడ్, తోపాటు వనపర్తి జిల్లా జర్నలిస్ట్ నాయకుల స్థానిక నాయకులు ప్రస్తుత ఆయన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించారు. పరమర్శించిన వారిలో రాష్ట్ర పత్రిక సంఘాల నాయకులు , పట్టణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు అవగాహన సదస్సు కార్యక్రమం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతు సోదరులందరూ రైతు అవగాహన కార్యక్రమం మన గద్వాల్ లో నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సౌజన్యంతో జరగబోయే గద్వాల రైతు సేవా సమితి వారి గద్వాల రైతు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 వరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ( గంజి) ,గద్వాల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమంలో రైతులు పండించే పంటలకు సలహాలు సూచనలు కొత్త పంటలపై అవగాహన పండ్ల తోటలలో మెలుకువలు మరియు అధిక దిగుబడిని ఇచ్చే విషయాలను రైతులందరికీ తెలియజేస్తారు మరియు నూతన విధానాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలియజేస్తారు. కావున ఇట్టి కార్యక్రమానికి రైతు సోదరులు,పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని రైతు సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

## మృతుల కుటుంబలను పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన శేఖర్ ఇటీవలే మరణించారు. మరియు అదేవిధంగా రాముడు కుమార్తె ఇటీవలే మరణించారు ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మ శాంతి చేకూర్చాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఎమ్మెల్యే సతీమణి వెంట నాయకులు శ్రీరాములు, విజయ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సాయం ఆందజేత : కొన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం చిన్న రాజామూర్ గ్రామానికి చెందిన హరిజన్ బాల కిష్టన్న 56.స0.. అకాల మరణం మృతి చెందడం వల్ల ఇంటికి పెద్దదికు కోల్పోవడంతో శుక్రవారం నాడు ఆ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తము 5000 రూపాయలను. జికేఅర్. ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోనా రాజశేఖర్ ఆర్థిక సాయం. అందించారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్ని విధాల సహాయం చేసేందుకు ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన మున్సిపల్ ఆటో



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఆర్డిఓ కార్యాలయం ఎదురుగా పాత గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు పక్కన రోడు పక్కల నిలిపి ఉన్నటువంటి మున్సిపల్ చెత్త ఆటో కి మంటలు అంటుకున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డు పక్కన ఉన్న చెత్తకు మంటలు అంటించడం ద్వారా ఆ మంటలు చెత్త పక్కన నిలిపివేసిన ఆటో కి తగలడంతో ఆటో కూడా మంటలో కాలిపోయింది. అటుగా వెళుతున్న స్థానికులు ఆటోకు మంటలు అర్పడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని స్థానికులు చెబుతున్నారు.

## క్షణికావేశంలో డీజిల్ ఒంటిపై పోసుకొని నిప్పు అంటించుకుని వ్యక్తి మృతి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** క్షణికావేశం తో ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లాల్ కోట గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై ఆర్ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం గుడబర్ల ఆంజనేయులు లాల్ కోట గ్రామ నివాసికి ఇద్దరు కుమారులు ఒక కూతురు సంతానం కలరు. పెద్ద కొడుకు అగు గుడబర్ల రాములు , వయసు 24 సంవత్సరాలు ఈనెల 19 రోజు రాత్రి అందాజా ఏడు గంటలకు తన ఇంటి దగ్గరనే తాగిన మైకంలో కుటుంబ సభ్యులతో గొడవపడి డీజిల్‌తీసుకొని తన ఒంటిపై పోసుకొని నిప్పంటించుకొనినాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు 108 లో మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినారు. చికిత్స పొందుతూ కాలిన గాయాలనుండి కోలుకోలేక నిన్న రాత్రి 7:30 గంటలకు ఆసుపత్రి నందు చనిపోయినాడు. మృతునికి వివాహమై భార్య, ఇద్దరు పిల్లల సంతానం కలరు. తండ్రి రాములు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని వారి బంధువులకు అప్పగించి దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్సై తెలిపారు

## సుదర్శన్ గౌడ్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ వాకిటి సత్యం



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ తీవ్ర అనారోగ్యానికి గురై గత కొన్ని రోజుల నుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు డిశ్చార్జి అయి ఇంటికి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ వాకిటి బ్రహ్మమ్మ సత్యం సుదర్శన్ గౌడ్ ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్నిచ్చి రూపాయలు3000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కుర్వ నర్సింహులు, %+%.రాములుగౌడ్, పరశురాం రెడ్డి, %ణూ%. నారాయణ ,బాలకృష్ణా రెడ్డి , బ్రహ్మయ్య చారి , యాదయ్య చారి,గుగ్గిళ్ల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ యాదిరెడ్డికి పితృవియోగం.. పరామర్శించిన మాజీ సిడిసి ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో సాక్షి ఫోటో జర్నలిస్ట్ పనిచేస్తున్న యాదిరెడ్డి పితృవియోగానికి గురయ్యారు. కొత్తకోట పట్టణానికి చెందిన మొద్దు వేదాంత రెడ్డి అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ సిడిసి ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రైతుగా శ్రమశక్తిని నమ్ముకున్న వ్యక్తి వేదాంత రెడ్డి నిరంతరం కుటుంబ బాధ్యతలు నిర్వర్తించి అనారోగ్యంతో అసువులు బాయడం బాధాకరమని కన్నీటి పారిఅంతమయ్యారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం అందించారు. పరమర్శించిన వారిలో మాజీ ఉమ్మడి జిల్లా సిడిసి ఛైర్మన్ భీసం చెన్నకేశవ రెడ్డి , మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యం యాదవ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు అద్వానీ శీను ,5వ వార్డ్ కౌన్సిలర్ మన్యం యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ సింధు గార్మెంట్ వెంకటేష్ ,రామకృష్ణ తదితరులు వున్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవతో 12వ వార్డులో డ్రైనేజీ కల్వర్టు పనులు మొదలు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో డ్రైనేజ్ మురుగు కల్వర్టు సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు వార్డు కాంగ్రెస్ నాయకుల సాయంతో ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లగా.. ప్రజల ప్రస్తుత ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని పేదరికంలోని వార్డు ప్రజలు ఏ ఒక్కరు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరవద్దని.. యుద్ధప్రాతి పరికన డ్రైనేజీ కల్వర్టు మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో శుక్రవారం పనులు మొదలు ప్రారంభించారు. అందుకు వార్డు ప్రజలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాపయ్య గారి కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాపయ్య గారి కృష్ణారెడ్డి , దాసరి రాములు, కదిరే మహేష్, నెంబర్ శేఖర్, 12వ వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ లబ్ధిదారులకు శనివారం చెక్కులను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తహసిల్దారు ఎల్లయ్య తెలిపారు. మండలంలోని 18 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు ఉదయం 10 గంటలకు స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి చేరుకోవాలని ఆయన కోరారు.

# ఆర్టీసి ఆస్తులను కాపాడాలి...



### - ఆర్టీసీ ఉద్యోగులకు పిఆర్సి విడుదల చేయాలి
### - కేంద్ర ప్రభుత్వ సహాయ మాజీ న్యాయవాది రఘువీర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆర్టీసి స్థిరాస్తులను కాపాడి ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న పి ఆర్ సిలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ సహాయ మాజీ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత కేసి ఆర్ పరిపాలనలో ఆర్టీసీని ప్రభుత్వ పరం చేయాలని అధికారిక ప్రకటనను, ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లకు సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్దేశంతో జారీ చేసిన జీవోలను గవర్నర్ సూచనల మేరకు సరిదిద్ది అమలుపరచాల్సి ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా పెండింగ్లో పడిందని అన్నారు. దాదాపు రెండు నెలలుగా నిరవధిక నిరాహార దీక్షలు చేసి సాధించుకున్న ఆ డిమాండ్కు ఆనాటి ప్రతిపక్ష నాయకునిగా కాంగ్రెస్ ప్రెసిడెంట్గా సమర్థించి వారి మద్దతుతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల భద్రత విషయంలో గానీ వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన పిఆర్సి ఫిట్మెంట్ల విషయంలో కానీ ఆనాటి ప్రభుత్వంలోని పార్టీ నాయకుల అక్రమ కబ్జాలోకి వెళ్లిన ఆర్టీసీ శాశ్వత స్థిరస్తుల విషయంలో కానీ ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కిన పది నెలలు దాటినప్పటి వాటి ఊసునేత్తకపోవడం విచారకరమని విమర్శించారు. ఇది సి ఎం రేవంత్ రెడ్డి చేతకానితనానికి నిదర్శనం అన్నారు. ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలను రద్దుచేసిన కేసీఆర్ ప్రజాస్వామిక వ్యతిరేకిగా చిత్రించి విమర్శించిన రేవంత్ రెడ్డి 10 నెలలు దాటిపోయినప్పటికీ యూనియన్ ఎన్నికల విషయంలో గానీ ఉద్యోగుల భద్రత విషయంలో కానీ ఒక్కటంటే ఒక్క స్టెప్ తీసుకోకపోవడం విచారకరం అన్నారు. ఆ విషయంలో పాత యూనియన్ల నాయకులు కూడా కనీసం రేవంత్ రెడ్డిని అడగకపోవడం దురదృష్టకరం అన్నారు. అంతేకాకుండా ఈరోజు ప్రతిపక్ష నాయక పాత్ర వహిస్తున్న టిఆర్ఎస్ నాయకులు గానీ అధ్యక్షులు గాని వారు చేపట్టిన ఆర్టీసీ ప్రభుత్వ పరం అనే చర్య విషయంలో కేటీ రామారావు ఏమాత్రం గుర్తు చేయకపోవడం డిమాండ్ చేయకపోవడం విచారకరం అన్నారు. పైగా మహాలక్ష్మి ఉచిత పథకం పేరిట అటు మహిళా ప్రయాణికులకు ఇటు పురుష ప్రయాణికులకు కొట్లాటలు పెట్టి చోద్యం చూస్తున్న సిఎం హిందువుల పండుగలైన దసరా దీపావళి సంక్రాంతిలకు ప్రత్యేక ప్రయాణాలు చేస్తున్న ప్రయాణికులపై 50 శాతం రేట్లను పెంచి స్పెషల్ బస్సుల పేరిట దోపిడీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఆ జీవోను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ పిఆర్సి లను ఫిట్మెంట్లను మంజూరు చేసి వారిని ఆదుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. దాదాపు వందలాదిమంది డ్రైవర్లు కండక్టర్లు రిటైర్ అవుతున్నప్పటికీ రిక్రూట్మెంట్ లేకపోవడం షెడ్యూల్ బస్సులకు సిబ్బంది లేకపోవడం వల్ల క్యాన్సిల్ చేసి వాటి పేరిట స్పెషల్ బస్సులను వేయించి 50 శాతం భారం మోపడం ఎంతవరకు సమంజసమని అన్నారు. వెంటనే రిక్రూట్మెంట్ చేసి ఉద్యోగులకు రావాల్సిన ప్రభుత్వ బకాయిలను వెంటనే విడుదల చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.

# తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు మహాకవి దాశరథి

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు మహాకవి దాశరథి అని తెలంగాణ ప్రాంతంలోను ఎంతో మంది కవులను స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు మహాకవి దాశరథి లాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు నేటి తరానికి కాకుండా భావితరాలకు ఆదర్శప్రాయుడని ఆయన జీవితం దేశానికే ఆదర్శ ప్రాయమని ఎస్పి రావుల గిరిధర్ పేర్కొన్నారు. తెలంగాణ జాతిని జాగృతం చేసిన ప్రజాకవి దాశరథిని ఆయన కొనియాడారు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కవులు, కళాకారులు విద్యార్థులు, పాదదర్శకంగా మరింత సేవలందించాలని ఎస్పీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా దాశరథి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై దాశరథి శతజయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సాహిత్య త్రైమాసిక పత్రిక పునాస సంచికను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమ కవులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. జాతీయ స్వతంత్ర పోరాట సమయంలో నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని నిరసిస్తూ ప్రజలను తమ రచనల ద్వారా చైతన్యపరిచి తెలంగాణ ప్రాంతా విముక్తికి ఊపిరి పోసిన మహనీయుడని అన్నారు ఆ సందర్భంలో పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. పండిత కుటుంబంలో పుట్టిన దాశరథి సంస్కృతాంధ్ర, ఆంగ్లం ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యాన్ని కలిగి అద్భుతమైన రచనలు చేశారని చెప్పారు. అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరం మహాంద్రయం అమృతాభిషేకం ఆయనను మహా కవిగా నిలబెట్టాయి. పద్యం,వచనం, గేయం, నాటకం, కథ అనువాదం, మున్నగు ప్రక్రియలలో ఆయన తమ రచన వ్యాసంగాన్ని కొనసాగించారు. రాష్ట్ర కేంద్ర సాహిత్య అవార్డులతో పాటు కళాప్రపూర్ణ గౌరవ డాక్టరేట్ పురస్కారాలు అందుకున్నారు. వందలాది సినిమా పాటలకు ప్రాణం పోసిన దాశరథి ఆచల్లని సముద్ర గర్భం అనే ప్రబోధాత్మకగీతం ఎంతోమందిని ఆలోచింపజేసి ధ్రువతారల నిలిచిందని ఎస్పీ అన్నారు. దాశరథి జీవితం సాహిత్యం గురించి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి దాశరథి కృష్ణమాచార్య సాహిత్యంలోని కొన్ని కవితలను వినిపించి అలరించారు. గోదారి గట్టుంది గట్టుమీద పిట్టుంది పిట్ట మనసులో ఏముంది అని మంచి మనసులు రాసిన పాటను విద్యార్థులకు పూలరంగు పూలరంగు దాని గురించి నీవు రావు నిదుర రాదు నాచిపోయే ఈ రేయి అంటూ దాశరథి కృష్ణమాచార్యులు చేసిన సాహిత్య సేవను కొనియాడారు. %చీజజ% -విద్యార్థులను గురించి ఉద్దేశిస్తూ స్వాగతం పలికిన విధానానికి వారిని అభినందించారు. చెడు అలవాట్లకి బానిసలు కాకుండా మద్యపానము ధూమపానం లాంటి అలవాట్లు చేసుకోకుండా చక్కగా కళాశాలకు వస్తూ చక్కగా చదువుకోవాలని వారు సూచించారు. వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్ మరియు సాహిత్య వేత్తలు డా.నాళేశ్వరం శంకరం, డా.పెబ్బేటి మల్లికార్జున్, గంటా మనోహర్రెడ్డి,అర్ధ చంద్రప్రకాశ్రెడ్డి, శ్రీమతి పాలడుగు సరోజినీదేవి,డా.రాధా కుసుమ, కళాశాల తెలుగు అధ్యాపకులు ఎజ్జు మల్లయ్య,యం.రంజిత్కుమార్ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమర్పిఎస్ అనుబంధ సంఘాల మాదిగల ధర్మయుద్ధ మహాసభ ను జయప్రదం చేయండి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్పఅలియాస్ కళ్యాణ్ మాదిగ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ కళా భవనం ,ఎస్సీఉపకులల అనుబంధ సంఘా ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 30 న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జడ్చర్లలో కేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ మహాసభ ను జయప్రదం చేయాలని, ఎమ్మార్పియాస్ జిల్లా అధ్యక్షుడు కారెప్ప పిలుపు ఇచ్చారుఈ సంద్భంగా అయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ..మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు.ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు ఐతదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ,రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు .దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం ఐతదని మాదిగలు ఎంతో సంతోషించారు అన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు. విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది. ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదన్నారు ఒక జాతికి న్యాయం చేయడం కన్నా ముఖ్యమంత్రి పదవీ కాపాడుకోవడమే ఎక్కువా అంటూ మండిపడ్డారు మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో గడ్డం కృష్ణయ్య. ఎంపీ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గుర్రాల హన్మంతు ఎస్సీ ఉపాకులాల నారాయణపేట జిల్లా అధ్యక్షులు చల్లా వెంకటేష్. ఎస్సీ మోర్చనారాయణపేట జిల్లా సీనియర్ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేస్తుందని మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని సమావేశంలో హాల్లో కమిటీలను ఏర్పాటు చేసేందుకు అవగాహన సమావేశం నిర్వహించారు జిల్లా ఉన్నత అధికారులు ఆదేశానుసారం బాల్య వివాహాలు అరికట్టేందుకు గ్రామాల్లో కమిటీలను వెయ్యనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిలక్ రెడ్డి ఎంపీడీవో శంకర్ నాయక్ ఎస్ఐ నరేష్ కుమార్ సభ్యులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుల వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి నాగులపల్లి గ్రామానికి చెందిన మందపురం మనోజ్ తన సొంత డ్రాక్టర్ తో ఏదుల శివారు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రమణ గౌడ్ గారిని సన్మానించిన జి తిరుపతి గౌడ్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ రవీంద్రభారతిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న గారి ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా రామన్న గౌడ్ గారిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గుండ్రాతి తిరుపతయ్య గౌడ్ గారు జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న మరియు రమణ గౌడ్ గారిని సన్మానించారు . ఈ కార్యక్రమంలో దుర్గన్న చుక్క శ్రీనివాస్ విక్రమ్ గౌడ్ శ్రీనివాస్ ముదిరాజ్. బాలరాజు గౌడ్ సురేందర్ గౌడ్ లింగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి నిజముద్దీన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డు, రిజిస్టర్ల ను పరిశీలించారు. శిథిలవస్థకు చేరిన తరగతి గదులను పరిశీలించారు. భద్రత పరమైన సలహాలు సూచనలు సూచించారు. ఆనంతరం 3 నుంచి 5 వ తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులో అభ్యాస సామర్థ్యాలు మెరుగుపరిచి, ఉపాధ్యాయులు నిబద్దతో విధులు నిర్వహించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాయప్ప, ఉపాధ్యాయులు దేవేంద్రమ్మ, టబాసున్, పాల్గొన్నారు.

# మక్తల్ అభివృద్ధి చేసింది మాజీ ఎమ్మెల్యే చిట్టెం

### - నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధం బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రజాక్షేత్రంలో మాట్లాడే పద్ధతి గురించి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి నేర్పించాల్సిన అవసరం లేదని ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి మీ నాయకుడు రేవంత్ రెడ్డి కి నేర్పించాల్సింది గా బిఆర్ఎస్ నాయకులు సూచించారు.మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చిన్న హనుమంతు,కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్,జగ్గాలి రాములు,మొగులప్పలు మాట్లాడుతూ... గురువారం నాడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యానాలను ఖండిస్తూ... 18 సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి ఏం చేశారో మీకు చెప్పాల్సిన అవసరం లేదని నియోజకవర్గ ప్రజలకు తెలుసు కాబట్టి మూడు పర్యాలు వారిని గెలిపించిన చరిత్ర చిట్టెం రామ్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు వారి కృషి వలన సంగబండ,భూత్పూర్ రిజర్వాయర్లను పూర్తిచేసి నియోజకవర్గంలో దాదాపు లక్ష యాభై వేల ఎకరాలకు సాగునారు అందించిన చరిత్ర చిట్టెం రామన్నదని అన్నారు. ఈరోజు రైతన్నలు ఎంతో సంతోషంగా ఉన్నారంటే వారి కృషి ఫలితం అని వాస్తవంగా 18 సంవత్సరాలుగా మా నాయకుడు చిట్టెం రామన్న తన సొంతగా ఆర్థికంగా అభివృద్ధి చెందని మాట వాస్తవమని అని అది మేము సైతం ఒప్పుకుంటామని కానీ మీరు 10 నెలలు వ్యక్తిగతంగా ఎంత అభివృద్ధి చెందారో ఆర్థికంగా నియోజకవర్గ ప్రజల ముందు అద్దంలాగా కనిపిస్తుందన్న విషయాన్ని మర్చిపోవద్దని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి సూచించారు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎప్పుడు లిఫ్టుల కింద సాగు చేసే రైతులకు వ్యక్తిగతంగా కరెంటు బిల్లులు పంపించిన దాఖలాలు లేవని అవి తెలుసుకోవాల్సిన అవసరం ఎమ్మెల్యేకి ఎంతైనా ఉందని వారు తెలిపారు రైతుల పక్షాన ప్రశ్నిస్తే ఎదురు దాడి చేసి తప్పించుకోవాలని చూడడం సరైనది కాదన్నారు పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా డిగ్రీ కళాశాల కోర్టు 150 పడకల ఆసుపత్రి కృష్ణ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంగంబండ నిర్వాసితులకు నిధులు మంజూరు చేయిస్తే వాటిని ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంజూరు చేయించినట్లు చెప్పుకోవడం చూసి నియోజకవర్గంలోని ప్రజలు యువకులు నవ్వుకుంటున్నారు అనే విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. మీరు ఏ చర్చకు సిద్ధమైన దానికి మా నాయకుడు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అవసరమైన సమయంలో కచ్చితంగా రావడానికి సిద్ధంగా ఉన్నారు ఏమాత్రం వెనుకంజ వేసే ప్రసక్తే లేదని తెలిపారు మీ తోటకు చప్పట్లకు భయపడి ప్రసక్తి లేదని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ సమావేశంలో బిఆర్.ఎస్ నాయకులు జుట్లశంకర్,నరసింహారెడ్డి,మన్నన్,శివారెడ్డి,అశోక్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# చైల్డ్ డెవలప్మెంట్ కమీటీ ఆఫీస్ లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట పట్టణంలోని చైల్డ్ డెవలప్మెంట్ కమీటీ ఆఫీస్ లో పారాలీగల్ వాలంటీర్ హాజమ్మ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పారాలీగల్ వాలంటీర్స్ హాజమ్మ, సుకన్య వారు మాట్లాడుతూ పిల్లలను మానసికంగా మరియు శారీరకంగా ప్రభావితం చేస్తున్నందున బాల కార్మికులు ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన ఆందోళనగా ఉన్నారు. పిల్లల భవిష్యత్తును కూడా నాశనం చేస్తుంది. బాల కార్మిక చట్టం, 1986 ప్రకారం 14 ఏళ్లు నిండని వ్యక్తిని బాలలుగా నిర్వచించారు. బాల కార్మికులు ఆర్థిక కార్యకలాపాలలో భాగంగా లేదా పూర్తి సమయం ఆధారంగా పిల్లలను నిమగ్నం చేసే పద్ధతి. ప్రతి బిడ్డను దేవుని బహుమతిగా పరిగణిస్తారు, దానిని కుటుంబం మరియు సమాజంతో శ్రద్ధ మరియు ఆప్యాయతతో పెంచాలి, అయితే సామాజిక-ఆర్థిక సమస్యల కారణంగా పిల్లలు పరిశ్రమలు, తోలు ఫ్యాక్టరీలు, హోటళ్ళు మరియు స్వీయ-సేవ రెస్టారెంట్‌లలో పనిచేయవలసి వస్తుంది. సమాజంలోని ఆర్థిక సమస్యలలో బాల కార్మికులు చిన్న సమస్య కాదు కాబట్టి బాల కార్మికులను నిర్మూలించాలంటే ముందుగా మనం సమాజంలోని సామాజిక-ఆర్థిక సమస్యలపై దృష్టి పెట్టాలి. 33 మిలియన్ల మంది పిల్లలను వివిధ రకాలైన బాలకార్మికుల్లో నియమించిన ఆసియా దేశాలలో భారతదేశం అగ్రగామిగా ఉంది. భారత రాజ్యాంగం కూడా పిల్లలకు కొన్ని హక్కులను అందిస్తుంది మరియు 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ఏ కర్మాగారంలో లేదా ప్రమాదకరమైన పనిలో నియమించకూడదని బాల కార్మికులను నిషేధించింది, పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి అవకాశాలు మరియు సేవలను అందిస్తారు, వారు ఉచితంగా అందిస్తారు. మరియు 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికీ నిర్బంధ విద్యలు మొదలైనవి. బాల కార్మికులకు అనేక కారణాలు ఉన్నాయి అంటే పేదరికం, అప్పులు, వృత్తిపరమైన అవసరాలు మొదలైనవి. పేదరికం ప్రధాన సమస్యలలో ఒకటి మరియు పిల్లలను వారి కుటుంబాలను పోషించడానికి సహాయంగా పరిగణించబడుతుంది. పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం కారణంగా తల్లిదండ్రులు వారిని పాఠశాలలకు పంపలేకపోతున్నారు. తద్వారా పేద తల్లిదండ్రులు తమ పిల్లలను తక్కువ వేతనాలకు పనికి పంపుతున్నారు. కాబట్టి ముందుగా మనం సమాజంలోని పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రయాయత్నించాలి. వారు జ్ఞానాన్ని సంపాదించనివ్వండి, డబ్బు కాదు మీ దురాశను పక్కన పెట్టండి, పని కాదు, విద్య వారికి అవసరం.వారి సామర్థ్యాన్ని అర్థం చేసుకోండి, బాల కార్మికులు వారి ఉత్పాదకతను తగ్గించవచ్చు. బాల కార్మికులను అరికట్టడానికి తగిన పద్ధతులు మరియు లక్షలాది మంది పిల్లలు, బాల్యం మరియు విద్యాభ్యాసం కాకుండా, శ్రమలోకి నెట్టబడ్డారు, తరచుగా వారి ఆరోగ్యం మరియు అభివృద్ధిని పణంగా పెడుతున్నారు. ఈ రోజు ఉజ్వల భవిష్యత్తు కోసం బాల కార్మికులను అంతం చేయడానికి మరియు చర్య తీసుకోవడానికి తగిన పద్ధతులు, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (%ూజూూ%) చట్టం గురించి, బాలలపై లైంగిక వేధింపులను పరిష్కరించడానికి భారతదేశంలోని ప్రధాన చట్టాలు గురించి తెలియజేసారు. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగలో అందరికి ప్రధాన హక్కులు మానవ హక్కులు, పౌర హక్కులు, వినియోగదారుల హక్కులు, స్త్రీ హక్కులు, బాలల హక్కులు, వైకల్యం హక్కులు, స్వేచ్ఛ హక్కు, సమాచార హక్కులు, సీనియర్ సిటిజన్ హక్కులు, ట్రాఫికింగ్ హక్కులు, మహిళా హింస, మానవ హక్కులూ సమాన అవకాశాలు కల్పించిందన్ని అన్నారు హక్కుల తగిన చట్టాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్స్ హాజమ్మ,సుకన్య, ఆషా కార్యకర్తలు, చైల్డ్ డెవలప్మెంట్ కమీటీ సంస్థ సిబ్బంది, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# సమాజ సేవలో పోలీసుల పాత్ర అమోఘం

### - ఎస్సైకు సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు



**లింగాల, మేజర్ న్యూస్:** సమాజ సేవలో పోలీసుల పాత్ర అమోఘమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసుల సేవలు గొప్పవన్నారు. శాంతిభద్రతలు అదుపు తప్పే క్రమంలో పోలీసుల జోక్యం అనివార్యమపని అన్నారు. చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరించాలన్నారు. శాంతి భద్రతను కాపాడడంలో నిమగ్నమై ఉన్న పోలీసులకు మండలంలోని ప్రజలు సహకరించాలని ఎస్ఐ నాగరాజు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ డైరెక్టర్, జనార్ధన్,మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ కొండల్ రావు, నియోజకవర్గ గిరిజన ఉద్యోగ సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య,జ్ఞానేశ్వర్ రెడ్డి,దారారం శ్రీశైలం, కాంగ్రెస్ బీసీ నాయకులు శ్రీశైలం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, నందిని మండల ఎన్ ఐ సి ఐ ప్రెసిడెంట్ సాయి యాదవ్, సజ్జు,రాజేష్,శివ, హరితేజ,రవి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
26 అక్టోబరు 2024

## టాస్క్ సెంటర్ కోసం స్థలం పరిశీలించిన ఐటి మంత్రి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న టాస్క్ సెంటర్ ఏర్పాటు కోసం రాష్ట్ర ఐటి శాఖామంత్రి శ్రీధర్ బాబు స్థల పరిశీలన చేశారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు డైట్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మంత్రి వెంట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జి. మధుసుధన్ రెడ్డి, వాకిట శ్రీహరి, వీర్లపల్లి శంకర్, అనిరూద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, టిపిపిసి నాయకులు యస్ వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బియన్ రెడ్డి కాలని మధురా నగర్ రెడ్డి బాలికల హాస్టల్ దగ్గర మహిళ యువత సాధికారత కోసం ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నవరత్నాల గురించి వివరించారు. రసాయానాలు లేకుండా సేకరించిన సీతాఫలాలు, మయూరి బ్రాండ్‌ను మంత్రి ఆవిష్కరించారు.

## కూలిపోయిన ఇండ్లను పరిశీలించిన ఆర్ఐ శంకర్



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో శుక్రవారం ఆర్ ఐ శంకర్ పర్యటించారు, ఈ సందర్భంగా అయన ప్రస్తుత వర్షాకాలం లో కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో కూలిపోయిన అటువంటి ఇళ్లను బాధితుల అభ్యర్ధన మేరకు పరిశీలించారు.అనంతరం ఆర్ ఐ శంకర్ మాట్లాడుతూ బాధితుల అభ్యర్తన చేసుకోగ మండల తహసీల్దార్ లక్ష్మి దేవి ఆదేశాల మేరకు వచ్చి పరిశీలించిన చేశామని, కూలిన ఇళ్ల గురించి రిపోర్ట్ తయారు చేసి ఉన్నత అధికారులకు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో అయన తో పాటు శేఖర్ పాల్గొన్నారు.

## నేడు పేట మండలంలో చేపపిల్లల పంపిణీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం లో ఈనెల 26న చేపపిల్లల పంపిణీ చేయనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి తెలిపారు.మండలంలోని జాజపుర్, పెరపల్ల, చిన్నాజట్రం, అపిరెడ్డి పల్లి, సింగారం, ఎక్లాస్ పూర్, బయిరంకొండ గ్రామాల్లో80 నుంచి వంద ఎం ఎం చేపపిల్లలను ఆయ చెరువుల్లో వదలడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కస్తూర్బా బాలికల పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన మండల ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ధరూర్ మండల విద్యాధికారి రవీంద్ర బాబు సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను,మరియు రికార్డుల పరిశీలన, సామాన్లు భద్రపరచు గదిని మరియు వంట రూమ్ కూడా పరిశీలించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఎంఈఓ వెంట సిఆర్పి నరసింహులు ఉన్నారు.

## నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**వంగూరు మేజర్ న్యూస్ :** నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. ఆయన శుక్రవారం మండలం లోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అందులో భాగంగా రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం జరుగుతున్న పాల శీతలీ కరణ కేంద్రమును 20 కోట్లతో కొండారెడ్డిపల్లి గ్రామ శివారు నుండి గేటు వరకు నాలుగు లైన్ల రహదారి పనులను పరిశీలించారు. అనంతరం వంగూరు గ్రామ శివారులో ప్రతిపాదించిన సోలార్ విద్యుత్ ప్లాంటుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నాలుగు లైన్ల ఆర్ అండ్ బి పనుల తోపాటు అండర్ డ్రైనేజీ సిసి రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులను ఎప్పటిలోగా పూర్తి అవుతాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు కోట్లతో చేపట్టే మెయిన్ రోడ్డు నుండి మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు చేపట్టేందుకు ప్రతిపాదనలను రూపొందించి నివేదికలతో పాటు ఫోటోలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు నోడల్ అధికారి జీవి రమేష్ మండల తాసిల్దార్ మురళీమోహన్ పంచాయతీరాజ్ ఏఈ మణిపాల్ ఆర్ అండ్ బి విద్యుత్తు మున్సిపాలిటీ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి





**గండీడ్ మేజర్ న్యూస్:**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో గ్రామాలను అభివృద్ధి చేస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కొమిరెడ్డిపల్లి గ్రామం నుండి షేక్ పల్లి గ్రామం వరకు 3 కోట్ల 45 లక్షల రూపాయలతో బిటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి పనులు చేయకుండా శిలాఫలకాల వరకే పరిమితం అయ్యారని ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు.అనంతరం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గండీడ్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. సల్కార్ పేట్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.వెన్నచెడ్, సాలార్ నగర్ చెరువులలో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మత్స్య సహకార సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 100% సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ చేస్తుందని అన్నారు.అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అయితదని అన్నారు. త్వరలోనే రైతులకి ఎకరాకి 7,500 రైతు భరోసాని అందజేస్తామని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో ప్రకటించిన 6 గ్యారంటీలను అన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,పీసీసీ సభ్యులు నరసింహారావు,పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ఎమ్.నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచు ప్రభాకర్ రెడ్డి,వెన్నచేడ్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బోయిని గోపాల్,పిఏసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆశన్న,ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ కొట్య నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్యా నాయక్ నాయకులు ఆశి రెడ్డి,మోహన్ నాయక్,పులిందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,భగవంతు రెడ్డి,గుండాల చెన్నయ్య,సాలార్ నగర్ ప్రాజెక్టు చైర్మన్ కయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ ఆలయంలో రికార్డు స్థాయిలో వేలంపాటలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఐదో శక్తి పీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వేలం పాట నిర్వహించారు ఈ వేలం పాట ద్వారా ఆలయాలకు రికార్డు స్థాయిలో ఆలయాలకు మూడు కోట్ల 48 లక్షల 12 వేల రూపాయల ఆదాయం సమకూరింది. (1) పూజ సామాగ్రి కు ఒక కోటి 27 లక్షలు మహేష్ గౌడ్ (2) బుక్ స్టాల్ 22 లక్షలు ఐ వెంకటరామిరెడ్డి (3) వాహనాలు వసూలు చేయుటకు 70 లక్షలు పి సతీష్ రెడ్డి(4) చీరల వేలం 91 లక్ష మహేష్ గౌడ్ (5) కొబ్బరి చిప్పలు 12 లక్షల 30,000 రూపాయలు టీ మోహన్ (6) వసతి గదులు 9,50,000 రూపాయలు బి రమేష్ నాయుడు (7) క్యాంటీన్ 9 లక్షల 12 వేల రూపాయలు జానకిరామ్ (8) మరుగుదొడ్లు ఏడు లక్షల ఇరవై వేల రూపాయలు సుంకన్న వేలంపాటలో చేజిక్కించుకున్నారు. ఈ వేలం పాట తేదీ : 01-12-2024 నుండి 30-11-2025 సంవత్సరం కాల పరిమితి ఉంటుంది. టెండర్ దక్కించుకున్న వారు దేవస్థానం షరతులకులోబడి నిర్వహించుకోవాలని దేవస్థానం వారు తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456